# మీ జాబులు - మా జవాబులు

**పి.వి, అమలాపురం.**

సంఘమిత్ర ఇంగ్లీషు సంచిక బాగుంది. ఈ పత్రిక తెలుగు పాఠకులకే పరిమితముకాక, అందరికి అందుబాటులోకి వస్తున్నందుకు ఆనందంగా ఉంది. ముఖచిత్రం, ముఖచిత్రకథనం చాలాబాగున్నాయి. 'పేను-పెసరచేను' విశ్లేషణ బాగుంది. చరిత్రకెక్కిన చరితార్థులు శీర్షిక లేకపోవడం వెలితిగా అనిపించింది.

**ధన్యవాదములు. చరిత్రకెక్కిన చరితార్థులు శీర్షికను ప్రచురించవలెనని మావంతుగా కృషిచేసాము. రచనలు ఆలస్యముగా అందడము, దానిని పత్రికలో ప్రచురించడానికి కావలసిన సహాయము అందక వీలు పడలేదు. ఈసారి సంచికలో మీ శీర్షికను చూడవచ్చు. ||సం||**

*** *** ***

**లక్ష్మి అనంత్ కరణం, కూపర్టినో, కాలిఫోర్నియా.**

సంచికలో ముఖచిత్రం, టైటిల్ చక్కగా కుదిరి ఆకర్షణీయంగా ఉంది. 'నా స్మృతి పథంలో ఒకరోజు' చాలా బాగుంది. మేథావధానం గురించి చదువుతుంటే చాలా ఆనందం కలిగింది. కాలిఫోర్నియాలో ఈ తరగతులను నిర్వహించే ఆలోచన ఏదైనా ఉందా?

**మీ అభిమానానికి ధన్యవాదములు. గత మూడు సంవత్సరములుగా ప్రతి వేసవిలో నిర్వహిస్తున్న శ్రీనివాస రామానుజన్ మేథమేటిక్స్ క్లబ్‌లో ఈ విషయములను నేర్పడం జరుగుతున్నది. అయితే మనకు తెలిసినది నలుగురితో పంచుకోవాలనే సదుద్దేశ్యముతో ప్రారంభించిన ఈ కార్యక్రమమునకు అందరూ అర్హులే. పెద్దవారు ఈ విషయములను గ్రహించి వారి వారి ప్రాంతములలో తరగతులు నిర్వహిస్తే ఎంతో ప్రయోజనము ఉంటుందని మా విశ్వాసము. త్వరలో వేరు వేరు ప్రాంతములలో తరగతులు ప్రారంభించాలనే మా ఆకాంక్ష. ||సం||**

*** *** ***

**సంగీత, ఈస్ట్ గోదావరి జిల్లా.**

'బ్రహ్మార్పణమంటే' చక్కగా తెలియజేసారు. నిత్యమూ మనము చేసే పూజ అంతరార్థము తెలియకపోతే అది వృధా. 'మన ఆచారాలు - అంతరార్థములు' అనే శీర్షిక ద్వారా ఇలాంటి విషయములు తెలియజేస్తున్నందుకు ధన్యవాదములు.

**ఇలాంటి విషయములు మరిన్ని మీముందుకు రాబోతున్నాయి. ఆస్వాదించండి. ||సం||**

*** *** ***

**పాఠకులకు మనవి**

*మీకు తెలిసిన విషయములను పంపితే, సంఘమిత్ర ద్వారా అది నలుగురితో పంచుకుందాం!*